www.vishalabharati.com
epaper:vishalabharati.com
బుధవారం, హైదరాబాద్
11 అక్టోబర్ 2023
విశాల భారతి
GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక

## సబితమ్మ ఈ ప్రశ్నలకు జవాబు చెప్పు..



**ఎల్బీనగర్, విశాల భారతి :** దమ్ముంటే మేము అడిగిన ప్రశ్నలకు విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమాధానం చెప్పాలని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ సవాల్ విసిరారు. లేదంటే ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోయానని ఒప్పుకొని మహేశ్వరం నియోజకవర్గం ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తుంది. ''మహేశ్వరం

..మిగతా |5| లో



### 60 యేండ్లుగా పెంకుటిల్లులో కొనసాగిస్తున్నాం

- పెంకుటిల్లు కూలిపోయింది
- నివసించడమే చాలా భయంగా ఉంది
- డబల్ బెడ్ రూమ్, గృహలక్ష్మి ఏవి రాలేదు.

4



### సీనియర్లకు ప్రాధాన్యమివ్వండి సారూ..

- కేసీ వేణుగోపాల్‌తో కాంగ్రెస్ సీనియర్ల భేటీ
- కాంగ్రెస్ తాండూర్ నియోజకవర్గ టికెట్ పై చర్చ
- బీఆర్ఎస్ నుంచి వచ్చిన వారికి టికెట్ ఇవ్వొద్దు

5



### ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాహన తనిఖీలు

**6 లక్షల పట్టివేత**

మేడిపల్లి మండలంలో ఎన్నికల కోడ్ నేపథ్యంలో మేడిపల్లి పోలీసులు, ఎస్ఓటీ మల్కాజిగిరి పోలీసులు సంయుక్తంగా వాహనాలు తనిఖీ చేశారు.

2



- అన్నీ పార్టీలు ఆహ్వానిస్తున్నాయి
- టిక్కెట్ ఇస్తేనే పార్టీలో చేరుతా
- పదవులు కాదు..ఆత్మగౌరవం కావాలి
- బీఆర్ఎస్ పిలిచి టికెట్ ఇస్తదనుకున్నా
- వేచి చూస్తా..స్పందించకపోతే స్వతంత్రంగా పోటీ
- 16న కొత్తపల్లి నుంచి పాదయాత్ర..ప్రజల మధ్యనే పార్టీకి రాజీనామా
- గడప గడపకు వెళ్తా..కాళ్ళు మొక్కి ఓట్లడుగుతా
- నా ఎదుగుదలను ఓర్వలేక స్థానిక ఎమ్మెల్యే ఇబ్బంది పెట్టిండు
- ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్

# ఎన్నికల్లో పోటీ పక్కా..

## రాజీ లేదు, బీఆర్ఎస్ పార్టీకి రాజీనామే

**పటాన్ చెరువిశాలభారతి :** పటాన్ చెరు నియోజకవర్గం నుండి ఎన్నికల్లో పోటీ చేయడం పక్కా అని ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ స్పష్టం చేశారు. అన్ని పార్టీలు తనకు ఆహ్వానిస్తున్నాయని.. టికెట్ ఇచ్చే పార్టీలోనే చేరుతానన్నారు. ముదిరాజ్ బిడ్డలకు పదవులు కాదని ఆత్మగౌరవం ముఖ్యమని చెప్పారు. ప్రగతి భవన్ నుంచి పిలుపు వస్తదనుకున్నా.. టిఆర్ఎస్ అధిష్టానం స్పందించకపోతే కార్యకర్తల కోరిక మేరకు స్వతంత్రంగా పోటీ చేసేందుకు సిద్ధమౌతున్నట్టు వెల్లడించారు. మంగళవారం పటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామంలో ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, శ్రేయోభిలాషులు సబ్బండ వర్గ నేతలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నీలం మధు మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపి, టిడిపి, బీస్పి, ఇతర పార్టీలు తనకు పార్టీలోకి రమ్మంటున్నాయని, టికెట్ ప్రకటిస్తేనే చేరుతానని చెప్పినట్టు తెలిపారు. జడ్పీ చైర్మన్, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇస్తామని గతంలో మంత్రి హరీశ్‌రావు

..మిగతా |2| లో



## కౌన్సిలర్ భర్తపై చర్యలు తీసుకోవాలి

**తుర్కయంజాల్, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్‌పై దాడికి పాల్పడి, అసభ్య పదజాలంతో దూషించిన 11వ వార్డు కౌన్సిలర్ గుండా ధన్‌రాజ్ చర్యలు తీసుకోవాలంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ డిమాండ్ చేశారు. కౌన్సిలర్ భర్త తీరును నిరసిస్తూ తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఆఫీసు ఎదుట పారిశుధ్య సిబ్బంది, ఆఫీసు సిబ్బందితో కలిసి నల్లబ్యాడ్జిలతో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. అనంతరం ఆదిభట్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు డి.కిషన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్

..మిగతా |2| లో



## ఉప్పల్లో జోరుగా బిఆర్ఎస్ పార్టీ ప్రచారం

బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని గడపగడపకు ప్రచారం.
బారి మెజార్టీతో బిఎల్ఆర్ ను గెలిపిస్తాం
అరటికాయల భాస్కర్, ఉప్పల్ సీనియర్ బి.ఆర్.ఎస్ నాయకులు..

2

vishalabharathi Telugu Daily
విశాల భారతి
తెలుగు దినపత్రిక
GREATER HYDERABAD
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
బుధవారం, 11 అక్టోబర్ 2023 హైదరాబాద్





# ఎన్నికల్లో పోటీ పక్కా..

- రాజీ లేదు, బీఆర్ఎస్ పార్టీకి రాజీనామే
- అన్నీ పార్టీలు ఆహ్వానిస్తున్నాయి
- టిక్కెట్ ఇస్తేనే పార్టీలో చేరుతా
- పదవులు కాదు..ఆత్మగౌరవం కావాలి
- బీఆర్ఎస్ పిలిచి టికెట్ ఇస్తదనుకున్నా
- వేచి చూస్తా..స్పందించకపోతే స్వతంత్రంగా పోటీ
- 16న కొత్తపల్లి నుంచి పాదయాత్ర.. ప్రజల మధ్యనే పార్టీకి రాజీనామా
- గడప గడపకు వెళ్తా..కాళ్ళు మొక్కి ఓట్లడుగుతా
- నా ఎదుగుదలను ఓర్వలేక స్థానిక ఎమ్మెల్యే ఇబ్బంది పెట్టిండు
- ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్

**పటాన్ చెరువిశాలభారతి :** పటాన్ చెరు నియోజకవర్గం నుండి ఎన్నికల్లో పోటీ చేయడం పక్కా అని ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ స్పష్టం చేశారు. అన్ని పార్టీలు తనకు ఆహ్వానిస్తున్నాయని.. టికెట్ ఇచ్చే పార్టీలోనే చేరుతానన్నారు. ముదిరాజ్ బిడ్డలకు పదవులు కాదని ఆత్మగౌరవం ముఖ్యమని చెప్పారు. ప్రగతి భవన్ నుంచి పిలుపు వస్తదనుకున్నా.. టిఆర్ఎస్ అధిష్టానం స్పందించకపోతే కార్యకర్తల కోరిక మేరకు స్వతంత్రంగా పోటీ చేసేందుకు సిద్ధమౌతున్నట్టు వెల్లడించారు. మంగళవారం పటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామంలో ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, శ్రేయోభిలాషులు సబ్బండ వర్ల నేతలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నీలం మధు మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపి, టిడిపి, బీస్పి, ఇతర పార్టీలు తనకు పార్టీలోకి రమ్మంటున్నాయని, టికెట్ ప్రకటిస్తేనే చేరుతానని చెప్పినట్టు తెలిపారు. జడ్పీ చైర్మన్, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇస్తామని గతంలో మంత్రి హరీష్‌రావు చెబితే తాను ఒప్పుకోలేదని, ఎమ్మెల్యే టికెట్ కోరినట్టు పేర్కొన్నారు. ఇంత వరకూ బీఆర్ఎస్ నుంచి సానుకూల నిర్ణయం రాలేదని, ఈ నెల 16 తేదీ లోపు ఎవరు టికెట్ ఇస్తే ఆ పార్టీ కండువా కప్పుకుంటానని, లేనిపక్షంలో 16 నుంచి గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామం నుంచి పాదయాత్ర ప్రారంభిస్తామన్నారు. అదే రోజు ప్రజల సమక్షంలోనే బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తానని నీలం మధు సంచలన ప్రకటన చేశారు. పాదయాత్రలో గడప గడపకు వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుంటానని, ప్రజా సమస్యలు తీర్చడమే మేనిఫెస్టో ఉంటుందన్నారు. ఎన్ఎంఆర్ యువసేన ద్వారా అనేక సేవా కార్యక్రమాలను చేపట్టినట్టు గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి బీసీ బిడ్డగా తన ఎదుగుదలను ఓర్వలేక అనేక ఇబ్బందులు పెట్టినా, తప్పుడు కేసులు పెట్టినా పార్టీ ప్రతిష్ట పెంచేందుకు పనిచేశానని తెలిపారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్‌బెడ్ రూం ఇండ్లు ప్రారంభించేందుకు వస్తుంటే కట్టిన ఫ్లెక్సీలను ఎమ్మెల్యే కుమారునితో చింపించారని ఆరోపించారు. చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ సమయంలో మూడుసార్లు ఇంటికెళ్తే ఉండి లేరని చెప్పించారని ఆన్నారు. ఇంతా చేసిన టికెట్ ఇవ్వని పార్టీకి రాజీనామా చేసి స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో బరిలో నిలవాలని సబ్బండ వర్గాలు, ఎన్ఎంఆర్ యువసేన కోరడంతో స్వతంత్రంగా పోటీ చేసేందుకు నిర్ణయించినట్టు తెలిపారు. ఈ నెల 16వ తేదీన ఉదయం 10 గంటలకు ఒకటో పోలింగ్ బూత్ 'మీకొడుకుమీ ఇంటి గుమ్మంలో' అనే నినాదంతో పాదయాత్ర ప్రారంభించబోతున్నట్టు వెల్లడించారు. మీ ఇంటి బిడ్డగా మీ ముందు వస్తున్న.. ఆశీర్వదించి గెలిపించాలని నీలం మధు ముదిరాజ్ నియోజకవర్గ ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొల్లూరి మల్లేష్, మహేందర్ రెడ్డి, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, ఎన్ఎంఆర్ యువసేన కార్యకర్తలు పాల్గొన్నారు.




# సికింద్రాబాద్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ గా ప్రొ. జాస్తి.

## రవికుమార్ ఘన సత్కారం

**సికింద్రాబాద్,విశాలభారతి:** ఉస్మానియా సికింద్రాబాద్ పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన ప్రొ. జాస్తి. రవికుమార్ కి పలువురు విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్ధులు సత్కరించారు. ప్రొ.రవికుమార్ గతంలో అడిషనల్ కంట్రోలర్ ఎగ్జాం బ్రాంచ్, జాయింట్ డైరెక్టర్ ,యూ,ఎఫ్ ఆర్ ఓ డెరైక్టర్ గా,దూరవిద్య కేంద్రం జాయింట్ డైరెక్టర్ గా మరియు ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలకు కొ ఆర్డినేటర్ గా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి, ప్రస్తుతం



ఉస్మానియా యూనివర్శిటీ డిస్ట్రిక్ట్ పీజీ కళాశాలల డైరెక్టర్ గా సైతం కొనసాగుతున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.మృదులా లక్కరాజు,డా. పూర్ణచందర్, డా. బర్ల.శ్రీనివాస్, డా. రామేశ్వర్, డా. దుర్గాప్రసాద్, సతీష్, రాజు పాల్గొన్నారు.



# ఉప్పల్లో జోరుగా బిఆర్ఎస్ పార్టీ ప్రచారం

- బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని గడపగడపకు ప్రచారం.
- బారి మెజార్టీతో బిఎల్ఆర్ ను గెలిపిస్తాం
- అరటికాయల భాస్కర్,ఉప్పల్ సీనియర్ బి.ఆర్.ఎస్ నాయకులు..

**ఉప్పల్,విశాలభారతి:** ఉప్పల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అరటికాయల భాస్కర్ ఆధ్వర్యంలో ఉప్పల్ డివిజన్లో బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరటికాయల భాస్కర్ మాట్లాడుతూ ఒక మూడు రోజులుగా ఉప్పల్ డివిజన్లో ప్రచారం విజయవంతంగా కొనసాగుతుందని, ఏ కాలనీకి వెళ్ళిన బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, నిరుపేదలకు బిఎల్ఆర్ సేవా సంస్థ ద్వారా చేసిన సేవలు రానున్న ఎన్నికల్లో బండారి లక్ష్మారెడ్డిని బారి మెజార్టీతో గెలిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం సీనియర్ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని ప్రతి గడపకు చేరాయని,ముఖ్యంగా ఆసరా, కళ్యాణ లక్ష్మి,రైతు బంధు,రైతు బీమా,దళిత బంధు, వంటి పథకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని,ప్రజలలో బి ఆర్ఎస్ పార్టీకి ఆదరణ తగ్గలేదని, ఉప్పల్ నియోజకవర్గంలో బండారి లక్ష్మారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని అందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు.ఉప్పల్ డివిజన్ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి, ఆకుల మహేందర్,కిరణ్,కిషోర్, మహిళా శ్రేణులు,యువ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# కౌన్సిలర్ భర్తపై చర్యలు తీసుకోవాలి

**తుర్కయంజాల్, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్‌పై దాడికి పాల్పడి, అసభ్య పదజాలంతో దూషించిన 11వ వార్డు కౌన్సిలర్ గుండా ధన్‌రాజ్ చర్యలు తీసుకోవాలంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ డిమాండ్ చేశారు. కౌన్సిలర్ భర్త తీరును నిరసిస్తూ తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఆఫీసు ఎదుట పారిశుధ్య సిబ్బంది, ఆఫీసు సిబ్బందితో కలిసి నల్లబ్యాడ్జిలతో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. అనంతరం ఆదిభట్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు డి.కిషన్, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కౌన్సిలర్ భర్త ధన్‌రాజ్ ఎలాంటి అధికారాలు లేకున్నా అనుచితంగా ప్రవర్తించారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగిని అసభ్యపదజాలంతో దూషించడం, దాడికి పాల్పడటం హేయమైన చర్య అన్నారు. ధన్‌రాజ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని పెత్తనం చెలాయించాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐ బాలరాజు, నగేశ్, వినయ్, సీఐటీయూ నాయకులు సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాహన తనిఖీలు

## 6 లక్షల పట్టివేత

**మేడిపల్లి,విశాలభారతి:** మేడిపల్లి మండలంలో ఎన్నికల కోడ్ నేపథ్యంలో మేడిపల్లి పోలీసులు, ఎస్ఓటీ మల్కాజిగిరి పోలీసులు సంయుక్తంగా వాహనాలు తనిఖీ చేశారు. అందులో భాగంగా మంగళవారం ఐఓసీ బస్టాప్ చెంగిచెర్ల వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మహీంద్రా హిల్స్ ఈస్ట్ మారేడుపల్లి, సికింద్రాబాద్ కి చెందిన మహమ్మద్ ఉమ్మర్ (50) వద్ద సుమారు 6 లక్షల రూపాయలకు చెందిన ఏ విధమైన ఆధారాలు లేని కారణంగా సీజ్ చేశారు. అతని వద్ద నుండి 6,01,940/ లక్షల రూపాయలు, బ్రీజా కారు,



సెల్ ఫోన్, కార్ తాళం సీజ్ చేశారు. ఎలక్షన్ కోడ్ సందర్భంగా నిబంధనల ప్రకారం తనిఖీ సమయంలో అధిక మొత్తంలో డబ్బు కలిగి ఉన్న వ్యక్తులు వాటికి సంబంధించిన ఆధారాలు కచ్చితంగా కలిగి ఉండాలని, లేనిపక్షంలో సీజ్ దీని కోర్టుకు అప్పగిస్తామని సీఐ సైదులు తెలియజేశారు.



## మంత్రి మల్లారెడ్డిని కలిసి సంపూర్ణ మద్దతు తెలిపిన యాదవ సంఘం ప్రతినిధులు

**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ యాదవ సంఘం మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డి ని బోడుప్పల్ BRS పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో యాదవ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి యాదవ సంఘం సంపూర్ణ మద్దతు చామకుర మల్లారెడ్డి. కి ఉంటుందని తెలిపారు అలాగే కొండ పోచమ్మ గుడి అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమనికి కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, యాదవ సంఘం అధ్యక్షులు జెనిగా బంగారు యాదవ్, ప్రధానకార్యదర్శి పోతుల మల్లేష్ యాదవ్, గుర్రాల వెంకటేష్ యాదవ్, కొత్త చక్రపాణి గౌడ్, జక్కా జయ రాములు, జెనిగా శ్రీరాములు, జాడిగే బాలయ్య యాదవ్, కొత్త శ్రీశైలం యాదవ్, బక్క రమేష్ యాదవ్, లక్ష్మయ్య యాదవ్, రాసాల సత్య నారాయణ యాదవ్, యర్రగుంట్ల సత్య మూర్తి యాదవ్, జైషెట్ల శ్రీనివాస్ యాదవ్, జెనిగా భాస్కర్ యాదవ్ ,జెనిగా హరి, బాటుక శ్రీనివాస్ యాదవ్,పాక సుధాకర్ పాల్గొన్నారు.

## 'కాంగ్రెస్ బలోపేతానికి కృషి'

**తుర్కయంజాల్, విశాలభారతి:** రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా తుర్కయంజాల్‌కు చెందిన గుడ్ల అర్జున్ నియమితులయ్యారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తుర్కయంజాల్ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిగా, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శిగా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా సేవలంధించానని, తనను పార్టీ అధిష్టానం గుర్తించి, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమించడం గర్వకారణంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. తనకు బాధ్యతలు రావడానికి సహకరించిన టీపీసీసీ కార్యదర్శి కొత్తకుర్మశివకుమార్, ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొత్తకుర్మమంగమ్మ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పాలకూర్ల రవికాంత్ గౌడ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తాళ్ల బాలశివుడు గౌడ్‌కి అర్జున్ ధన్యవాదాలు తెలిపారు.



## రాజకీయ నాయకుల ఫ్లెక్సీలకు ఎన్నికల కోడ్ వర్తించదా

**శామీర్ పేట్, విశాలభారతి:** మేడ్చల్ జిల్లా, శామీర్ పేట్ మండల పరిధిలోని అలియాబాద్ చౌరస్తా వద్ద రాజకీయ నాయకుల ఫ్లెక్సీ బోర్డులు మనకు అందరికీ దర్శనమిస్తున్నాయి. ఎన్నికల కోడ్ లో ఇలా రాజకీయ నాయకుల పోస్టర్లు ఫ్లెక్సీలు పెట్టవచ్చా అని స్థానికులు మాట్లాడుకుంటున్నారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ రాజకీయ నాయకుల ఫ్లెక్సీ బోర్డులు అలానే పెట్టి ఇప్పటికి తొలగించకపోవడంతో అధికారులు ఏం చేస్తారని విమర్శలు వస్తున్నాయి.




## బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా హరినాథ్ రెడ్డి

- ప్రజా సంక్షేమానికి,పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా
- బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్ రెడ్డి




**మేడిపల్లి,విశాల భారతి:** నవంబర్ జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడం లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తుంది.అందులో భాగంగా బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలో కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ,ప్రజలకు,పార్టీకి సేవలు అందిస్తున్న సీనియర్ నాయకులు, బోడుప్పల్ 7వ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ "హరినాథ్ రెడ్డి" బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా అధికారికంగా నియమించబడ్డాడు.బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి చేతుల మీదుగా హరినాథ్ రెడ్డి నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రజా క్షేమం కోసం పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని,కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ,రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడం కోసం అహర్నిశలు కృషి చేస్తానని,తనకు సహకరించిన పార్టీ సీనియర్ నాయకులకు,బోడుప్పల్ నగర కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులకు,పార్టీ శ్రేణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోటకూర అజయ్ యాదవ్,బొమ్మక్ కళ్యాణ్,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బిబ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు కొత్త ప్రభాకర్ గౌడ్, విశ్వేశ్వర్ గుప్తా,సీనియర్ నాయకులు పోగుల వీరారెడ్డి, బాల్ రాజ్ గౌడ్, రాపోలు రామస్వామి, రాసాల కుమార్ యాదవ్,కుర్రి శివశంకర్, తోటకూర రాజు యాదవ్, తోటకూర అశోక్ యాదవ్,రాపోలు ఉపేందర్, నవీన్,మహిళా అధ్యక్షురాలు ఆకుతోట గీతారెడ్డి,యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నం తరుణ్ గౌడ్, మేడ్చల్ యువజన అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్,ప్రధాన కార్యదర్శి ప్రశాంత్,గణేష్ నాయక్,రాపోలు రాము,అరవింద్ గౌడ్,శ్రావణ్ రెడ్డి,అర్జున్ రెడ్డి, కొల్లు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాగం సుజాత యాదవ్ జన్మదిన వేడుకలు

**పాల్గొన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ చైర్ పర్సన్ రాగం సుజాత యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరీ రామచందర్ యాదవ్ జన్మదిన వేడుకల్లో సుజాత యాదవ్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించి,శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ రాగం సుజాత యాదవ్ సాంఘిక సంక్షేమ శాఖలో ఎన్నో సేవలందించి ఎంతో మంది మహిళలకు ఆదర్శవంతరాలని, నిలిచారన్నారు.శేరిలింగంపల్లి లో సామాజిక, రాజకీయ సేవ సేవలందించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కోయ్యాల లక్ష్మణ్ యాదవ్, శేరిలింగంపల్లి గ్రామం అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గడ్డం రవి యాదవ్, టిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు గోపాల్ యాదవ్, ఎండి అజీమ్, రాజు ముదిరాజ్, ఎన్ ఎన్ టైలర్ ప్రొప్రైటర్ కుషన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రేయోభిలాషులు,పార్టీ కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని రాగం సుజాత యాదవ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.






## గీతంలో ఘనంగా ఉత్తమ తయారీ దినోత్సవం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న అరబిందో ఉపాధ్యక్షుడు డాక్టర్ సత్యేంద్రనాథ్**

పటాన్‌చెరువిశాలభారతి: గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాద్ లో మంగళవారం జాతీయ 'ఉత్తమ తయారీ విధాన' (జీఎంపీ) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అరబిందో ఫార్మా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ (కార్పొరేట్ క్వాలిటీ) డాక్టర్ సీ.వీ.సత్యేంద్రనాథ్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని 'ఉత్తమ డాక్యుమెంటేషన్ ప్రాక్టీస్' (జీఎంపీ) ప్రాముఖ్యతపై అతిథ్య ఉపన్యాసం ఇచ్చారు. జీఎంపీ నాణ్యత హామీలో అంతర్భాగమైనదని, మంచి తయారీ అలవాట్లతో ముడిపడి ఉందన్నారు. పత్రాల తయారీ, సమీక్షించడం, ఆమోదించడం, జారీచేయడం, రికార్డింగ్, నిల్వ చేయడం వంటి క్రమబద్ధమైన ప్రక్రియలన్నీ ఉత్తమ డాక్యుమెంటేషన్ ప్రాక్టీస్ లో భాగంగా ఆయన అభివర్ణించారు. ఉత్తమ తయారీ పద్ధతుల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ఔషధాలను స్థిరంగా ఉత్పత్తి చేయడంతో పాటు వినియోగానికి తగిన నాణ్యతా ప్రమాణాలతో, ఉత్పత్తి మార్గదర్శకాలకు అనుగుణంగా నియంత్రిస్తాయని డాక్టర్ సత్యేంద్రనాథ్ చెప్పారు. ఔషధాల తయారీలో నాణ్యత నిర్వహణ, సిబ్బంది అర్హత, పరిశుభ్రత, డాక్యుమెంటేషన్, రికార్డులు, పదార్థాల నిర్వహణ, ఉత్పత్తి, ప్యాకేజింగ్ వంటి అంశాల ప్రాధాన్యాన్ని కూడా ఆయన వివరించారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీ.ఎస్.కుమార్ అతిథిని స్వాగతించి సత్కరించగా, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ హైమ పొన్నగంటి వందన సమర్పణ చేశారు.







# 60 యేండ్లుగా పెంకుటిల్లులో కొనసాగిస్తున్నాం

- పెంకుటిల్లు కూలిపోయింది
- నివసించడమే చాలా భయంగా ఉంది
- డబల్ బెడ్ రూమ్, గృహలక్ష్మి ఏవి రాలేదు.
- కూలి పని చేస్తూ జీవనాని కొనసాగిస్తున్నాం



**శామీర్ పేట్, విశాలభారతి:** మండల పరిధి లోని తుర్కపల్లి గ్రామంలో గుర్రాల సత్తమ్మ 60 ఏండ్ల పెంకుటిల్లులో నివసిస్తున్నారు. భర్త చనిపోయాడు ఇద్దరు కుమారులు అందులో ఒకరు గుర్రాల నరసింహ భార్య లక్ష్మీబాయి వీరికి ముగ్గురు సంతానం ముగ్గురు కుమార్తెలు అందులో ఇద్దరికీ వివాహం జరగగా చివరి కుమార్ తో పాటు ఇంటిలో జీవనం కూలి పని చేసుకుంటూ వారి జీవనం కొనసాగిస్తున్నారు. మరొక కుమారుడు గుర్రాల గణేష్ ఆరే పేరు మంగమ్మ ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు కళ్యాణికి వివాహం జరగగా కల్పన వంశీ కిరణ్ లతో కలిసి పులి పని చేసుకుంటూ జీవనాన్ని కొనసాగించుకుంటున్నారు. గ్రామ పంచాయతీల చుట్టూ ప్రజాప్రతినిధుల చుట్టూ అధికారుల కార్యాలయాలు చుట్టు ఎన్నో సంవత్సరాలుగా తిరుగుతున్న ఇప్పటి వరకు మాకు ఎలాంటి సాహాయం లభించలేదు నర్సింలు డబల్ బెడ్రూం కోసం దరఖాస్తు పెట్టుకున్నాము గృహలక్ష్మి పథకం కోసం దరఖాస్తు పెట్టుకోవడం జరిగింది.కానీ ప్రజా ప్రతినిధులు ఎవ్వరు కూడా మాపై దయ చూపలేదు అన్ని రకాలుగా అన్ని వసతులు ఉన్న వారికి పెద్ద పెద్ద భవనాలు ఉన్న వారికి డబల్ బెడ్ రూమ్ గృహలక్ష్మి పథకాలు వరించాయి కానీ మాలాంటి పేద వారిని చూసే నాధుడే కరువయ్యాడు అధికారులు ఎలాంటి సర్వే చేయకుండా ఇలా డబల్ బెడ్ రూమ్లో ఉన్న వారికి ఇవ్వటం ఎంతవరకు న్యాయము అని కుటుంబం మొత్తం బదలో మునిగిపోయారు. అన్నీ రకాలుగా ఉన్నవారికి డబల్ బెడ్ రూమ్ నిజమైన నిరుపేదలకు చాల అన్యాయం జరిగింది. నిరుపేదలకు న్యాయం చేసే రాజకీయ నాయకులు లేరు ప్రజా ప్రతినిధులు లేరు అని వారు వాపోయారు. గుర్రాల నరసింహ, గుర్రాల గణేష్ కన్నీటి పర్యాంతమయ్యారు ఇప్పటికైనా అధికారులు మా ఇంటిని సందర్శించి మాకు తగు న్యాయం చేయాలని. మాకు డబల్ బెడ్ రూమ్ కేటాయించాలని అధికారులను వేడుకుంటున్నారు. కుటుంబం రాత్రుళ్ళు పడుకోవాలంటే భయం భయంగా పడుకోవాల్సిన దుస్థితి వచ్చింది మాకు ప్రాణభయంతో పడుకోవాల్ వస్తుంది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఎన్నికల నియమావళి చేయాలి



**మేడ్చల్, విశాలభారతి:** శాసనసభ ఎన్నికల నేపథ్యంలో మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూ.చ. తప్పకుండా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందన్నారు. రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికలకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని.. ప్రస్తుతం మోడల్ కండక్ట్ ఆఫ్ కోడ్ (ఎన్నికల ప్రవర్తనా నియమావళి) అమలులో ఉందని పేర్కొన్నారు. షెడ్యూల్ విడుదల అనంతరం 72 గంటలు అతి ముఖ్యమని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆస్తులపై వాల్ రైటింగ్, పోస్టర్లు, హోర్డింగులు, బ్యానర్లు తదితరాలన్ని 24 గంటల లోపు, అన్ని పబ్లిక్ స్థలాల్లో ఉన్న వాటిని 48 గంటల్లో, ప్రైవేట్లో ఉన్న వాటిని 72 గంటల లోపు తొలగించాలని కలెక్టర్ వివరించారు. అలాగే వెబ్సైట్లలో రాజకీయ నాయకుల ఫోటోలు తొలగించాలని ప్రభుత్వ వాహనాలు రాజకీయ అవసరాలకు వాడరాదని ఈ సందర్భంగా సూచించారు. దీంతో పాటు ప్రభుత్వ అతిథి గృహాలు, హెలీప్యాడ్, ప్రభుత్వ మైదానాలు ఫస్ట్ కమ్ ఫస్ట్ కి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి కొత్తవి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడానికి వీల్లేదని ప్రగతిలో ఉన్న పనులు మాత్రమే చేపట్టాలని కలెక్టర్ అమోయ్ కుమార్ స్పష్టం చేశారు. ప్రగతిలో ఉన్న, ఇంకా ప్రారంభం కాని కొత్త పనుల జాబితా తమకు సమర్పించాల్సిందిగా కలెక్టర్ వెల్లడించారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 3వ తేదీన నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమై... నవంబరు 10వ తేదీ వరకు స్వీకరించడం జరుగుతుందని... 13న స్క్రూటినీ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. అలాగే నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ నవంబర్ 15. నవంబర్ 30వ తేదీన ఎన్నికలు నిర్వహించి, డిసెంబర్ 3న కౌంటింగ్ చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 171 (బి) ప్రకారం డబ్బులు ఇవ్వడం, తీసుకోవడం నేరమన్నారు. 171 (సి) ప్రకారం ఓటర్లను బెదిరించడం నేరమని తెలిపారు. సెక్షన్ 171 (ఏ) ప్రకారం ప్రచార పోస్టర్లు, కరపత్రాలు ముద్రించే ప్రింటింగ్ సంస్థలు తప్పకుండా వాటిపై ప్రింటర్ పేరు, పబ్లిషర్ పేరు, మొబైల్ నెంబర్లను విధిగా ప్రచురించాలని అలా చేయనట్లయితే బాధ్యులపై ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ సూచించారు. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయని... జిల్లా వ్యాప్తంగా ఐదు నియోజకవర్గాలకు 2,397 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో పురుషులు ఓటర్లు 3,06,854, మహిళా ఓటర్లు 2,88, 486 , ట్రాన్స్జెండర్స్ 42 మంది మొత్తం 5,95,382 మంది ఉన్నారని... మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో పురుషులు 2,36,804, మహిళా ఓటర్లు 2,32,009. ట్రాన్స్జెండర్లు 9 మంది మొత్తం కలిపి 4,68,822 మంది ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో పురుషులు 3,51,307, మహిళా ఓటర్లు 3,17,793 మంది, ట్రాన్స్జెండర్లు 153 మంది మొత్తం ఓటర్లు 6,69, 253 మంది ఉన్నారని... కూకట్పల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో పురుషులు 2,34,575 మంది ఉండగా, మహిళా ఓటర్లు 2,12,828 మంది, ట్రాన్స్జెండర్లు 120 మంది మొత్తం ఓటర్లు 4,47,527 మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో పురుషులు 2,65,493 మంది, మహిళా ఓటర్లు 2,44,657 మంది, ట్రాన్స్జెండర్లు 37 ఉండగా... మొత్తం ఓటర్లు 5,10,187 మంది ఉన్నట్లు వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఐదు నియోజకవర్గాల్లో పురుషులు 13,95,033, మహిళా ఓటర్లు 12,95,773 మంది, ట్రాన్స్జెండర్లు 361 మంది ఉండగా జిల్లా వ్యాప్తంగా మొత్తం ఓటర్ల సంఖ్య 26,91,167 మంది ఉన్నారని తెలిపారు.



# శేరిలింగంపల్లిలో బిజెపి జెండా ఎగరేస్తాం

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మొవ్వ సత్యనారాయణ**

**శేరిలింగంపల్లివిశాల భారతి:** రావణ ఎడికల్లో షేర్ లింగంపల్లిలో బిజెపి జెండా ఎగరవేస్తామని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మొవ్వ సత్యనారాయణ అన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రజా ఆశీర్వాద యాత్రలో మొవ్వా సత్యనారాయణ,సురభి రవీందర్ రావుల ఆధ్వర్యంలో హఫీజ్పేట్ డివిజన్ గంగారం ఆంజనేయ స్వామి దేవాలయం నుండి హుడా కాలనీ,శాంతి నగర్ మీదగా ప్రజా ఆశీర్వాద పాదయాత్రను కొనసాగించారు. ఈ పాదయాత్రలో భాగంగా ఇంటింటికి తిరిగుతూ,ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. పాదయాత్రలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మొవ్వా సత్యనారాయణ మాట్లాడుతూ 9 వేల కోట్ల అభివృద్ధి ఇదేనా? ఎక్కడచుసిన అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ వలన ప్రజలు ఇబ్బంది పడుతుంటే ఎమ్మెల్యే గాంధీకి కనపడటం లేదా అని ప్రశ్నించారు.హఫీజ్పేట్ డివిజన్ లో అడుగడుగునా సమస్యలు ఉన్నాయని,బీఆర్ఎస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రానున్న ఎన్నికల్లో బీజేపీ కి అవకాశం కలిపించాలని శేరిలింగంపల్లి లో కమలం వికసించిన వెంటనే అన్ని సమస్యలకి శాశ్వత పరిష్కారం కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు ,పార్టీ అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# ఏరులై పారుతున్న డ్రైనేజీ నీరు

**మురికి వాసనతో స్థానికులకు తీవ్ర ఇబ్బందులు**

**అల్వాల్, విశాలభారతి:** అల్వాల్ మున్సిపాలిటీ పరిధిలో 134వ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, రామ్ నగర్ కాలనీలో డ్రైనేజీ నిండి ఏరులై పారుతున్న కూడా అటువైపుగా ఏ అధికారి వచ్చి పర్యవేక్షించింది లేదని స్థానికులను తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి వార్డులో సీసీ రోడ్డుపై మురుగు నీరు ఏరులై పారుతుంది. రోజులు గడుస్తున్నా తీరని మురుగు సమస్యతో దుకాణదారులతో పాటు నివాసితులు ఇబ్బందులు పడుతున్నారు. మురుగు నీరు రోడ్లపైకి రావడంతో ప్రస్తుతం డెంగ్యు, మలేరియా లాంటి విషజ్వరాలు, సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్న స్థానిక కార్పొరేటర్, పట్టించుకోని వెంటనే పరిష్కార మార్గం చేపడితే బాగుంటుందని మొర పెట్టుకుంటున్నారు.





# శేరిలింగంపల్లిలో బిజెపి జెండా ఎగరేస్తాం

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మొవ్వ సత్యనారాయణ**

**శేరిలింగంపల్లివిశాల భారతి:** రావణ ఎడికల్లో షేర్ లింగంపల్లిలో బిజెపి జెండా ఎగరవేస్తామని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మొవ్వ సత్యనారాయణ అన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రజా ఆశీర్వాద యాత్రలో మొవ్వా సత్యనారాయణ,సురభి రవీందర్ రావుల ఆధ్వర్యంలో హఫీజ్పేట్ డివిజన్ గంగారం ఆంజనేయ స్వామి దేవాలయం నుండి హుడా కాలనీ,శాంతి నగర్ మీదగా ప్రజా ఆశీర్వాద పాదయాత్రను కొనసాగించారు. ఈ పాదయాత్రలో భాగంగా ఇంటింటికి తిరిగుతూ,ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. పాదయాత్రలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మొవ్వా సత్యనారాయణ మాట్లాడుతూ 9 వేల కోట్ల అభివృద్ధి ఇదేనా? ఎక్కడచుసిన అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ వలన ప్రజలు ఇబ్బంది పడుతుంటే ఎమ్మెల్యే గాంధీకి కనపడటం లేదా అని ప్రశ్నించారు.హఫీజ్పేట్ డివిజన్ లో అడుగడుగునా సమస్యలు ఉన్నాయని,బీఆర్ఎస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రానున్న ఎన్నికల్లో బీజేపీ కి అవకాశం కలిపించాలని శేరిలింగంపల్లి లో కమలం వికసించిన వెంటనే అన్ని సమస్యలకి శాశ్వత పరిష్కారం కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ,జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు,పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# నాగదేవత గుడికి ఆర్థిక సహాయం



**అల్వాల్, విశాలభారతి:** మల్కాజ్గిరి నియోజకవర్గం లోని మచ్చ బొల్లారం లో గల నాగదేవత దేవాలయానికి గుడి గోపురం డెవలప్మెంట్ కోసం టీమ్ సాయి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీమ్ సాయి టీం, ఆలయ భక్తులు పాల్గొన్నారు.



# హైవే విస్తరణ బాధితులకు ఎమ్మెల్యే అండ

**రేడియో స్టేషన్ పక్కన షెడ్ల తొలగింపు నిలిపివేత**

**హయత్ నగర్, విశాల భారతి:**
హయత్ నగర్.. రేడియో స్టేషన్ సమీపంలో రోడ్డు పక్కన తడకలతో షెడ్డు వేసుకుని జీవనం సాగిస్తున్న వారికి ఎమ్మెల్యే సుధీర్రెడ్డి అండగా నిలిచారు. మంగళవారం నేషనల్ హైవే విస్తరణలో భాగంగా కొన్ని షెడ్లను ఆర్అండ్బీ ఆఫీసర్లు తొలగించారు. విషయం తెలుసుకున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని షెడ్ల తొలగింపును ఆపారు. ఆర్అండ్బీ ఆఫీసర్ ధర్మా రెడ్డి తో ఫోన్లో మాట్లాడి ఇప్పటికే తొలగింపు విషయంపై ప్రభుత్వంతో మాట్లాడామని, కొన్ని రోజులు వారికి అవకాశం ఇవ్వాలని, తరువాత వేరోక చోటికి తరలిస్తామని వివరించారు.
దానికి ఆఫీసర్లు అంగీకరించారు. బాధితులు సుధీర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి,యువ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి, గుడిసెవాసులు పాల్గొన్నారు.





# మన దేశానికి యువ శక్తే గొప్ప సంపద

**భవిష్యత్తు ఫ్యూచర్ యూవతదే రాష్ట్ర గవర్నర్**

**సికింద్రాబాద్, విశాలభారతి:** మన దేశంలో అధిక సంఖ్యలో యూత్ ఉన్నారని వారే దేశానికి సంపద అని, రాష్ట్ర గవర్నర్ డా.తమిలిసై సౌందరరాజన్ అన్నారు.మంగళవారం రాత్రి ఓయూ దూరవిద్య కేంద్రంలో ఓయూ ఆధ్వర్యంలో నిర్వహించిన సిటిజన్ యూత్ పార్లమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళలు మనకు అంటూ స్వయంసం వృద్ధితో ఎదగాలని సూచించారు. యూత్ స్వామి వివేకానంద, భగత్ సింగ్ ల స్ఫూర్తితో ముందుకు పోవాలని దేశం కోసం మనవంతు తోడ్పాటు ఇవ్వాలని సూచించారు. మన దేశం సాంస్కృతిక సంప్రదాయలు గొప్పవి అని కొనియాడారు. నేను ఎలాంటి నిస్వార్థంగా లేకుండా ప్రజా జీవితంలో ఉన్నాను అని అన్నారు.చేసే వృత్తి రీత్యా ఏదైనా కమిట్మెంట్ తో పని చేయాలని కోరారు. అనంతరం యూత్ పార్లమెంట్ లో విజేతలకు ఆమె బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రో.ఆర్.లింబాద్రి, ఓయూ వీసీ ప్రో.రవీందర్, ఓయూ రిజిస్ట్రార్ ప్రో. లక్ష్మీ నారాయణ,డైరెక్టర్స్ ప్రో.జీబి రెడ్డి, రఘుపతి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సబితమ్మ ఈ ప్రశ్నలకు జవాబు చెప్పు..

**బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ సవాల్**



**ఎల్బీనగర్, విశాల భారతి :** దమ్ముంటే మేము అడిగిన ప్రశ్నలకు విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమాధానం చెప్పాలని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ సవాల్ విసిరారు. లేదంటే ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోయానని ఒప్పుకొని మహేశ్వరం నియోజకవర్గం ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తుంది. ''మహేశ్వరం నియోజకవర్గం నుంచి పోయే పన్నులు ఏంతా? మీరు తెచ్చింది ఎంతా.? కందుకూరు ఫార్మా రైతులకు, భూనిర్వాసితులకు కాంగ్రెస్ లో ఉన్నప్పుడు ఏం హామీ ఇచ్చారు. ఇప్పుడు ఏం మాట్లాడుతున్నారు. ఇచ్చిన హామీకి కట్టుబడి లేవా.? మహేశ్వరం పట్టణంలో 100 పడకల ఆస్పత్రి ఏమైంది.? ఇప్పుడున్న ఆస్పత్రిలో వైద్యసిబ్బంది, ఎక్యూప్ మెంట్ ఎందుకు లేదు.? తుక్కుగూడ ఫ్యాబ్ సిటీ.. మా భూముల్లో కంపెనీలు పెట్టి స్థానికులకు ఎంత మందికి కొలువులు, స్థలాలు ఎక్కడ ఇచ్చారో లెక్క చెప్పు.? బడంగ్ పేట, మీర్పేట్ కార్పొరేషన్లల్లో ఇంటి పన్నులు, నల్లా బిల్లులు నాడు ఎంత ఉండే. ఇప్పుడు ఎంత వసూల్ చేస్తున్నారు. రాజీవ్ గృహకల్ప ఇళ్ల రుణాల మాఫీ చేస్తామన్న హామీ ఏమైంది.? మల్టిస్పెషాలిటీ ఆస్పత్రి ఎక్కడ కట్టావు. గుర్రంగూడలో బస్సు డిపో ఎటుపోయింది. ఆర్కేపురం, సరూర్ నగర్ డివిజన్లల్లో ఎన్టీఆర్ నగర్, అంబేద్కర్ నగర్, భగత్ సింగ్ నగర్ వాసులకు పట్టాలు ఎప్పుడు ఇస్తారు.? ఇంటి టాక్సులు, నల్లాబిల్లులు ఫ్రీ అన్నారు ఎప్పడు చేస్తారు. దళిత బంధు, బీసీ బంధు, గిరిజన బంధు, డబుల్ బెడ్ రూమ్స్ ఎంత మందికి ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చేయండి. గృహాలక్ష్మి పథకానికి అప్లై చేసుకోవాలంటే గడువు ఉండదు. కానీ మద్యం టెండర్లకు మాత్రం కావాల్సిన సమయం ఇస్తారు. నీ విద్యాశాఖలో మన నియోజకవర్గం తోపాటు రాష్ట్రవాప్తంగా ఇప్పటికీ ఎన్ని ఖాళీలను భర్తీ చేశారో లెక్క చెప్పండి. ఏ ఉద్యోగ నోటిఫికేషన్ సక్రమంగా నిర్వహించారో ఒక్కసారి ఆలోచించండి. ఉద్యోగ, ఉపాధి లేక అల్లాడుతున్న నిరుద్యోగ యువతకు నిరుద్యోగభృతి ఇస్తామన్న హామీ ఎప్పుడు నెరవేర్చుతారు.'' ఈ ప్రశ్నలకు సమాధానం ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలని హితవు పలికారు. డబుల్ బెడ్ రూమ్స్, దళితబంధు, బీసీ బంధు, గిరిజన బంధు, నిరుద్యోగభృతి ఇప్పటికీ రానీ వారు మా బీజేపీకి ఓటు వేయండి. మేము అధికారంలోకి రాగానే ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చే బాధ్యత తీసుకుంటాం అని ప్రజలకు శ్రీరాములు యాదవ్ హామీ ఇచ్చారు

# సీనియర్లకు ప్రాధాన్యమివ్వండి సారూ..

- **కేసీ వేణుగోపాల్తో కాంగ్రెస్ సీనియర్ల భేటీ**
- **కాంగ్రెస్ తాండూర్ నియోజకవర్గ టికెట్ పై చర్చ**
- **బీఆర్ఎస్ నుంచి వచ్చిన వారికి టికెట్ ఇవ్వొద్దు**
- **సీనియర్ల భేటీతో మారిన తాండూర్ ఈక్వేషన్స్**
- **కేఎల్ఆర్ కు 'భట్టి' .. రఘువీర్రెడ్డికి రేవంత్మద్దతు**
- **ఇద్దరిలో ఎవరికో ఒకరికి టికెట్దక్కే ఛాన్స్..**





**విశాల భారతి, హైదరాబాద్:** తాండూర్ కాంగ్రెస్ టికెట్ లొల్లి హస్తినకు చేరింది. బీఆర్ఎస్ నుంచి వచ్చిన నాయకుడికి టికెట్ ఇస్తున్నారని పుకార్లు వస్తున్న నేపథ్యంలో హస్తినలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తో కాంగ్రెస్ సీనియర్లు, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. ఇటీవల పార్టీలో చేరిన వారికి టికెట్ ఇస్తే పార్టీకి చెడ్డ పేరు వస్తుందని మొదటి నుంచి పార్టీలో ఉన్న మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్, యువ నాయకుడు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్ రెడ్డి తమకు టికెట్ కేటాయించాలని కోరినట్లు విశ్వసనీయంగా తెలిసింది. సీనియర్ల అభిప్రాయాలు తెలుసుకున్న కేసీ వేణుగోపాల్ అందరికీ ఆమోద యోగ్యమైన నాయకుడిని అభ్యర్థిగా ప్రకటిస్తామని తెలిపినట్లు తెలుస్తోంది. కేఎల్ఆర్ కు సీఎల్పీ నేత 'భట్టి' మద్దతుగా నిలవగా.. రఘువీరా రెడ్డిని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రమోట్ చేస్తున్నారు. అయితే మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ కు లేదా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్ రెడ్డి లలో ఒకరికి టికెట్ దక్కే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.